తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
4 ఫిబ్రవరి 2026
పేజీలు : 08

# కన్నకొడుకులే కత్తులయ్యారా?

- భూమి కోసం తల్లిదండ్రులపై దాడులు
- చావు బ్రతుకుల మధ్య వృద్ధ దంపతుల అరణ్యరోదన



**నెక్కొండ, ఫిబ్రవరి 3 (జనం సాక్షి):** వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలో చోటుచేసుకున్న ఘటన మానవత్వాన్నే ప్రశ్నించే స్థాయికి చేరింది. కన్నకొడుకులే తల్లి తండ్రులను "ముసలివారు" అంటూ పక్కన పెట్టి, వారి భూమిని ఆక్రమించడమే కాకుండా, చివరికి ప్రాణాలకే ముప్పు తెచ్చే స్థితికి నెట్టిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.గిసుగొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన తిప్పని సమ్మయ్య అనే వృద్ధుడు తన భార్యతో కలిసి అనేక సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 270/డీ/1/ఏ (10 గుంటలు), 270/డీ/2 (1.20 గుంటలు) కలిపి మొత్తం భూమిని తమ కుమారుడైన తిప్పని సదానందం అక్రమంగా పట్టా చేసుకున్నాడని వృద్ధ దంపతులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా పొందిన పట్టాను వెంటనే రద్దు చేసి, తమ పేరుపై తిరిగి పట్టా చేయాలని అధికారులను కోరుతున్నా, ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, వృద్ధ దంపతులు నివసిస్తున్న ఇల్లు సుమారు 60 సంవత్సరాల క్రితం నిర్మించబడినదని, ఆ ఇంటిలోనే నిరంతరం నివసిస్తూ ఇంటి పన్నులు చెల్లిస్తూ, విద్యుత్ కనెక్షన్ కూడా తమ పేరుపైనే ఉన్నప్పటికీ, కుమారుడైన తిప్పని సదానందం ఇంటిని కూలగొట్టినట్లు వారు తెలిపారు. దీంతో వృద్ధ దంపతులు నేడు నిరాశ్రయులుగా మారి, పలు గ్రామాలు తిరుగుతూ జీవనం గడపాల్సిన దుస్థితి ఎదుర్కొంటున్నట్లు వాపోతున్నారు. అధికారులు స్పందించి తమకు తక్షణమే నివాస ఏర్పాట్లు చేయాలని వారు కోరుతున్నారు. ఇక గతంలో కుమారుడే తనపై దాడి చేయడంతో వృద్ధుడు తీవ్రంగా గాయపడి, కుడి చెయ్యి విరగడంతో పాటు మెదడులో రక్తం గడ్డ కట్టిందని వైద్యులు నిర్ధారించినట్టు బాధితుడు వెల్లడించారు. ఈ ఘటనపై వరంగల్ జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, గిసుగొండ పోలీస్ స్టేషన్‌లకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా, ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని వృద్ధ దంపతులు ఆరోపిస్తున్నారు.

**మేము చనిపోయిన తర్వాతేనా భూమి విషయంపై విచారణ చేస్తారా?**

వృద్ధులకు చట్టాలు లేవా? లేక ఉన్నా పనిచేయవా?" అంటూ అధికారుల తీరుపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భూమి కోసం తల్లిదండ్రులనే శత్రువులుగా చూస్తున్న కుమారుల చర్యలు, వృద్ధుల రక్షణ విషయంలో ప్రభుత్వ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఘటనపై తక్షణమే అధికారులు స్పందించి వృద్ధ దంపతులకు న్యాయం చేస్తారా? లేక కుమారుల దౌర్జన్యానికి వృద్ధులు బలైపోతారా? అన్న ప్రశ్నలు ఇప్పుడు గిసుగొండ మండలాన్ని దాటి, జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.



## మానుకోట జిల్లాలో తెలంగాణ జాగృతి -ఏఐఎఫ్‌బీ తొలి టికెట్..

- కల్వకుంట్ల కవిత సమక్షంలో ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థిగా షేక్ మునజా తబస్సుమ్ నామినేషన్..

**మహబూబాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 (జనం సాక్షి):** మానుకోట జిల్లా నుంచి తెలంగాణ జాగృతి అధ్యక్షులు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరి, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) పార్టీ నుంచి తొలి మున్సిపల్ టికెట్ దక్కించుకున్న ఘనత షేక్ అసిఫ్ అలీ షేక్ కుటుంబానికి దక్కింది. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉద్యమకారులు, తెలంగాణ వాదులకు ప్రధాన రాజకీయ పార్టీలు పని ప్రామాణికంగా కాకుండా డబ్బు ప్రామాణికంగా టికెట్లు కేటాయిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అన్యాయం జరిగిన అనేక మంది ఉద్యమకారులు తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత గారిని సంప్రదించగా, జాగృతికి ఎన్నికల గుర్తింపు రావడానికి ఇంకా సమయం పడుతుండటంతో, వారికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీతో అలయన్స్ ఏర్పాటు చేసి, వివిధ మున్సిపాలిటీల్లో 'సింహం' గుర్తుతో అభ్యర్థులను బరిలోకి దింపుతున్నారు. ఈ వ్యూహం ప్రస్తుతం ప్రధాన పార్టీల్లో గుండెల్లో దడ పుట్టిస్తున్నదని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ క్రమంలోనే మానుకోట జిల్లాలో ఉద్యమకారుడిగా సుపరిచితుడైన, ఆది నుంచే క్రమశిక్షణతో ఉద్యమాల్లో పాల్గొంటున్న షేక్ అసిఫ్ అలీ కుటుంబం నుంచి మిగతా 9లో..

### మహిళలను లైంగిక వేధింపులకు గురి చేస్తే

# చట్టపరమైన చర్యలు

- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పని ప్రదేశాలలో మహిళలను లైంగికంగా వేధించే వారిపై పోష్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు లైంగిక వేధింపుల నిరోధక చట్టం పాస్ - 2013 పై అవగాహన కలిగి ఉండాలని, పని ప్రదేశాలలో మహిళలకు భద్రత, గౌరవం, సమానత్వం కల్పించడమే లక్ష్యంగా చట్టం రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలలో, వాణిజ్య, వ్యాపార సముదాయాలలో, షాపింగ్ మాల్స్, జిన్నింగ్ మిల్లులు, ఇతర పని ప్రదేశాలలో పని చేసే మహిళలు లైంగిక వేధింపులకు గురైతే బాధిత మహిళలు నిర్భయంగా అంతర్గత ఫిర్యాదు కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని, పోష్ చట్టం 2013 ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. ఫిర్యాదు పై కమిటీ నిర్నిత కాలంలో విచారణ పూర్తి చేసి తగు చర్యలు తీసుకుంటుందని, అవసరమైతే పోలీస్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో, పని ప్రదేశాలలో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని, మహిళలపై లైంగిక వేధింపుల నిరోధానికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పోష్ చట్టం, అంతర్గత ఫిర్యాదు కమిటీ ఉద్దేశం, హక్కులు, ఫిర్యాదు విధానం, కమిటీ నిర్మాణం, బాధ్యతలు వంటి అంశాలపై అధికారులు, ఉద్యోగులకు స్పష్టమైన అవగాహన కల్పించడం జరుగుతుందని, కమిటీ వివరాలను నిర్దిష్ట ఫారం ద్వారా మిగతా 9లో..

# మంచిర్యాల మేయర్ పీఠం బిజెపిదే!

- బిఆర్ఎస్ పార్టీ మాకు పోటీ కాదు.
- కాంగ్రెస్, బిజెపి మధ్య పోటీ
- బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ ప్రేమేందర్ రెడ్డి



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ పాటుపడుతుందని కుటుంబ పార్టీలను, దోపిడి పార్టీలకు గుణపాఠం చెప్పాలని, ఈసారి కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటర్లు బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ ప్రేమేందర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థుల సమావేశంలో అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు .బిజెపి అభ్యర్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్ ఉండగా 58 డివిజన్లకు బిజెపి పార్టీ స్వయంగా అభ్యర్థులను బరిలో దించిందని మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులకు పార్టీ మద్దతిస్తుందని ఆయన పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజల కోసం పనిచేసే అభ్యర్థులను తమకు అందుబాటులో ఉన్న అభ్యర్థులను క్రమశిక్షణ గల భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి మంచిర్యాల మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన పేర్కొన్నారు.ఇప్పటివరకు 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీని చూశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చూస్తున్నారు.గత ఎన్నికల్లో హామీలే తప్ప ఆచరణలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్ని రంగాల్లో పూర్తిగా కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అయిందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో అధికార పార్టీ ఘోరంగా విఫలమైందని, గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రాంతానికి ఓరగ పెట్టిందేమీ లేదని ఎద్దేవ చేశారు.ప్రజలందరూ బిజెపి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్,మున్సిపల్ కార్పొరేషన్ బరిలో ఉన్న 58 మంది అభ్యర్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలను సత్వరమే పరిష్కరిస్తా

## సిపిఐ అభ్యర్థి మిట్టపల్లి సరిత - శ్రీనివాస్




**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 02(జనంసాక్షి):** తనను గెలిపిస్తే 22వ వార్డులో ఉన్న ప్రతి సమస్యను సత్వ రమే పరిష్కరిస్తానని సిపిఐ పార్టీ నుండి నామినేషన్ వేసిన మిట్టపల్లి సరిత – శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వార్డులో ప్రచారం నిర్వహిస్తూ వార్డులో ఉన్న సమస్యలను ఆమె ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. సింగరేణి అధీనంలో ఉన్న ప్రాంతం అయినప్పటికీ అటు మున్సిపల్, ఇటు సింగరేణి నుండి నిధులను మంజూరు చేపించి డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ దీపాలను కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 11 వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో బాలామృతం, దుస్తుల పంపిణీ

### పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 3 ( జనం సాక్షి):** అంగన్వాడి కేంద్రం లో చిన్నారులకు బాలామృతం, దుస్తులను పాపయ్యపేట గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ పంపిణీ చేశారు. మంగళవారం పాపయ్యపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు బాలామృతం ప్యాకెట్లు, దుస్తులను అందజేశారు. వీటిని చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మొగిలి పుష్పలత, ఆయా పల్లె లక్ష్మి, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

# వరి నారుతో కళాకృతులు

## పలువురిని ఆకట్టుకున్న సిద్ధ కుమారస్వామి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 3 ( జనం సాక్షి):** వరి నారుతో వివిధ కళాకృతులను ఏర్పాటుచేసి చెన్నారావుపేట గ్రామానికి చెందిన సిద్ధ కుమారస్వామి పలువురిని అబ్బురపరిచాడు. మంగళవారం కుమారస్వామి తన ఇంటి ఆవరణలో వరి నారుతో జై కిసాన్, అన్నదాత, తెలంగాణ రాష్ట్రం, రైతు భరోసా, నాగలి, కాకతీయ కళాతోరణం లాంటి ఆకృతులను ఏర్పాటుచేసి పలువురిని ఆకట్టుకున్నాడు. తాను వరి నారుతో ఏర్పాటు చేసిన వివిధ కళాకృతులను చూసి సిద్ధ కుమారస్వామిని గ్రామస్తులు, పలువురు అభినందించారు.

# జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ



**పరకాల, ఫిబ్రవరి 3 (జనం సాక్షి)** పరకాల పట్టణంలో ప్రము ఖ రాధిక ఫార్మసి యజమాని పేర్వాల రత్నాకర్ జనం సాక్షి నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం రోజున ఆవిష్క రించారు. ప్రజలకు వారధిగా ఉంటూ, రానున్న రోజుల్లో జనం సాక్షి దినపత్రిక మరింత ఆద రణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో సాదుల సతీష్, ఐత మహేష్ పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ క్రీడా విజేతలు వీరే

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 3 ( జనం సాక్షి):** మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ క్రీడా విజేతలను మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీర గోని స్వప్నలు ప్రకటించారు. మంగళవారం మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. కబడ్డీ బాలుర విభాగంలో ప్రథమ ఉప్పరపల్లి, ద్వితీయ జల్లి, బాలికల విభాగంలో ప్రథమ అమీనాబాద్, ద్వితీయ జల్లి, ఖోఖో బాలుర విభాగంలో ప్రథమ జల్లి, ద్వితీయ అమీనాబాద్, బాలికల విభాగంలో ప్రథమ అమీనాబాద్, ద్వితీయ జల్లి, వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ అమీనాబాద్, ద్వితీయ జల్లి, బాలికల విభాగంలో ప్రథమ జల్లి, ద్వితీయ అమీనాబాద్ గెలుపొందినట్లు ప్రకటించారు.

# ఉప్పరపల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

### ఆకట్టుకున్న విద్యార్థుల బోధన వేషధారణ




**చెన్నారావుపేట, ఫిబ్రవరి 3 ( జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారుల పాత్రలను పోషిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. అంతేకాక విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదులలో తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. నాగరాజు డీఈఓగా, ఆర్. కీర్తన హెచ్ఎంగా, మధునిషా ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. పాఠశాల నిర్వహణ, తరగతి గదుల పర్యవేక్షణ, ఉపాధ్యాయులతో సమావేశాలు వంటి కార్యక్రమాలను ఎంతో చక్కగా నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు, ప్రసంగాలు, క్రమశిక్షణ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం మరియు ఆత్మవిశ్వాసం పెంపొందించబడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. జడ్జిలుగా ఉపాధ్యాయులు గజవెల్లి సుందర్, వర్దెల్లి సతీష్ కుమార్ లు వ్యవహరించారు.

# యంగ్ రైటర్స్ మిలన్‌కు పడిదం రాజేందర్ ఎంపిక



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 3 ( జనం సాక్షి):** హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీ పక్కన పూలే అంబేద్కర్ సెంటర్ ఫర్ ఫిలాసఫీ ప్రాంగణంలో జరిగే కొత్తతరం కవుల మిలన్ కు అక్కల్ చెడ గ్రామానికి చెందిన యువ కవి, గాయకుడు పడిదం రాజేందర్ ఎంపికయ్యాడు. ఫిబ్రవరి 7, 8 తేదీలలో రెండు రోజుల పాటు జరిగే ఈ వర్క్ షాప్ కు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 40 మందిని ఎంపిక చేశారు. కవులలో పడిదం రాజేందర్ ఎంపిక కావడంతో ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పడిదం రాజేందర్ మాట్లాడుతూ సమాజ మార్పు కోసం బహుజన సిద్ధాంతంకై నా కలంలోని సిరా అనునిత్యం నిజాయితీగా పనిచేస్తుందని పాటలు, కథలు, కవితలు, వ్యాసాల రూపంలో సమాజాన్ని మేలుకొలుపుతానన్నారు. నన్ను ఎంపిక చేసిన మేధావులకు, సీనియర్ కవులందరికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్, జిలుకర శ్రీనివాస్, కవయిత్రి మెర్సీ మార్గరెట్, స్కైబాబా, పేర్ల రాము, హాథిరాం సభావట్, కవి యాకుబ్, తగుళ్ల గోపాల్, జి. లక్ష్మీనారాయణ, సంఘీశెట్టి శ్రీనివాస్, జూపాక సుభద్ర, బండారి రాజ్ కుమార్, చల్లపల్లి స్వరూప రాణి, ఎం. వినోదిని, కోయి కోటేశ్వరరావు, శ్రీనివాస్ గౌడ్, వనపట్ల సుబ్బయ్య, తదితరులు హాజరు కానున్నారు.

# గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలి..డివైఎఫ్ఐ




**హనుమకొండ, ప్రతినిధి ఫిబ్రవరి 03 (జనం సాక్షి):** గంజాయి స్మగ్లర్ల దాష్టికానికి అసువులు బాసిన నిజామాబాద్ ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ నక్కల గుట్టలోని కాళోజి విగ్రహం దగ్గర డివైఎఫ్ఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. జనవరి 23న గంజాయి సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు నిజామాబాద్ శివారులోని మాధవ నగర్ వద్ద ఎక్సైజ్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా ఎక్సైజ్ పోలీసులను చూసిన గంజాయి స్మగ్లింగ్ ముఠా సభ్యులు పారిపోయేందుకు ప్రయత్నించగా ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య వారిని పట్టుకునే ప్రయత్నంలో గంజాయి ముఠా సభ్యుల తమ కారుతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను ఢీకొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడ్డారని ఎనిమిది రోజులపాటు సౌమ్య ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి విధి నిర్వహణలో అసాధారణ తెగువ ప్రదర్శించి అసువులు బాసిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పోలీసులకే రక్షణ లేనప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ఛత్తీస్గఢ్ మహారాష్ట్రకు సంబంధించిన గంజాయి డ్రగ్స్ స్మగ్లర్లు తెలంగాణలోకి ప్రవేశిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం ఇప్పటివరకు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా సిటీ నుండి గ్రామాల వరకు విస్తరించిందని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు నిగా పెట్టాలని. రెండు నెలల క్రితం చర్లపల్లి లో కెమికల్ కంపెనీ పేరుతో డ్రగ్స్ ను తయారు చేస్తూ విదేశాలకు పంపిస్తున్న పరిస్థితి ఉందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ గంజాయి పై స్పెషల్ వింగ్లను ఏర్పాటు చేసి ఇలాంటి ఘటనలు పునావతం కాకుండా చర్యలు తీసుకోవాలని. వెంటనే కానిస్టేబుల్ సౌమ్య మృతికి కారణమైన గంజాయి స్మగ్లర్లను కఠినంగా శిక్షించాలని సౌమ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు కే.కుమార స్వామి , యం.సతీష్ , డివైఎఫ్ఐ నాయకులు జి.గణేష్, కే.మహేందర్ , రాజు పాల్గొన్నారు

# ఆడపిల్లల చదువే అసమానతలకు అడ్డుకట్ట

వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** ఆడపిల్ల ల చదువే అసమానతలకు అడ్డుకట్ట అని వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని బి. రాజమణి అధ్యక్షతన ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా అందరికీ జాతీయ బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు.ఆడపిల్లలు ప్రతి రంగాల్లో ముందుండాలని ఆడపిల్లల కోసం ప్రభుత్వం ఎన్నో రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఆడపిల్లలలో భయం ఎక్కువగా ఉంటుందని దానివల్ల కొంతమంది వెనుకడుగు వేస్తూ ఉంటారని అలా కాకుండా ధైర్యంగా ఆడపిల్లలు అనుకున్న లక్ష్యాల్ని నెరవేర్చుకోవాలని తెలిపారు.జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజమణి మాట్లాడుతూ చదువు బాలికలకు ఎంతో ముఖ్యమని చదువుతూనే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ప్రభుత్వం బాలికల సాధికారత కోసం ఎన్నో రకాల కార్యక్రమాలు నిర్వహిస్తుందని ముఖ్యంగా బేటి బచావో బేటి




పడావో కార్యక్రమాన్ని ఆడపిల్లల రక్షణ ,విద్య కోసం విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ మాట్లాడుతూ విద్య అంటే సరస్వతి దేవి, ఆరోగ్యం అంటే పార్వతీదేవి ఇవి రెండూ ఉంటేనే జీవితంలో ముందుకు ఎదుగుతారని తెలియజేస్తూ ప్రభుత్వం ఆడపిల్లల కోసం ఎన్నో రకాల పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కస్తూర్బా పాఠశాలలలో మంచి భోజనంతోపాటు మంచి విద్య అందించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు మాట్లాడుతూ మన వరంగల్ జిల్లాలో1000 మంది బాలురకు 945 మంది మాత్రమే బాలికలు ఉన్నారన్నారు.లింగ నిష్పత్తి ఇంకా తక్కువగానే ఉందని తెలియజేస్తూ ప్రభుత్వం బాలికల ఆరోగ్యం కోసం ఆర్బీ ఎస్ కే అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఫిజికల్ యాక్టివిటీస్ కూడా చేయాలని అలా చేయడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ బాలికలు వారి సమస్యలను అధిగమించేలా మన జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.ఈ రోజుల్లో సోషల్ మీడియా ప్రభావం వల్ల చాలా మంది మోసాలకి గురవుతున్నారని సోషల్ మీడియాని మంచికి కాకుండా చెడుకు ఉపయోగించడం జరుగుతుందని ఇలా చేయకుండా ప్రతి విద్యార్థిని బాగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలలో ఉండాలని తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు.బాలికల, మహిళల రక్షణ కోసం ఉన్న టోల్ ఫ్రీ నెంబర్స్, పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వెంకటరామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ప్రకాష్, చెన్నారావుపేట తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, చెన్నారావుపేట ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, మండల విద్యాశాఖ అధికారిని సరళ, కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మారుమూల ప్రాంతాల్లో పాఠశాలను ప్రోత్సహించండి



**పెంచికల్ పేట్ ఫిబ్రవరి 3(జనంసాక్షి):** మండలంలోని గుండేపల్లి ఎంపీపీ ఎస్, ప్రభుత్వ పాఠశాలలో, వంటగదుల నిర్మాణం కొరకు పునాదులు తవ్వగా, ఫారెస్ట్ అధికారులు అడ్డుకొని పునాదులను, ఆపివేయడంతో, ఫారెస్ట్ అధికారులతో, గ్రామస్తులంతా వాగ్వివాదానికి దిగడం జరిగిందని, తమ ఇంటికోసం కాదని, ప్రభుత్వం పాఠశాలలో చదివే, విద్య భవిష్యత్తు ను అడ్డుకున్నట్లు, అవుతుందని గ్రామస్తులు ఆవేదన చెందారు. పై అధికారుల ఆదేశాల మేరకు, అడ్డుకోవడం జరిగిందని, అక్కడున్న ఫారెస్ట్ అధికారులు తెలిపారు. వెంటనే పునాదుల నిర్మాణానికి అడ్డుకోకుండా చూడాలని గ్రామస్తులు కోరారు.

## చెన్నారావుపేటలో ఘనంగా

## ప్రారంభమైన సీఎం కప్ టోర్నమెంట్

- గ్రామీణ క్రీడాకారులను వెలికితీయడానికే సీఎం కప్ దోహదం చేస్తుంది
- చెన్నారావుపేట మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ క్రీడలు మండల కేంద్రంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట సాయి శివానంద్ అధ్యక్షతన జరిగిన క్రీడా పోటీలలో ముఖ్య అతిథులుగా మండల స్పెషల్ అధికారి డాక్టర్ బాలకృష్ణ, మండల తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఎంఈఓ బైరి సరళలు పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఉప్పరపల్లి , చెన్నారావుపేట ,పాపయ్యపేట జల్లి, అమీనా బాద్ ఐదు క్లస్టర్లు కలిపి మండల స్థాయి మహిళలు, పురుషుల విభాగంలో ఖోఖో, కబడ్డీ ,వాలీబాల్ అథ్లెటిక్స్ క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్పెషల్ అధికారి బాలకృష్ణ మాట్లాడుతూ శారీరక వ్యాయామానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ టోర్నమెంటు దోహద పడుతుందని తెలిపారు. తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ మాట్లాడుతూ ప్రతినిత్యం యువతీ యువకులు కనీసం గంటసేపైనా వ్యాయామం చేయాలని అలాగే క్రీడల్లో పాల్గొనాలన్నారు. శారీరక ఆరోగ్యం బాగుంటేనే మానసిక ఆరోగ్యము బాగుంటుందన్నారు. వివిధ గ్రామాల నుంచి వంద లాది మంది క్రీడాకారులు మండల స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొ న్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు వీరగొని స్వప్న, బిక్షపతి, మంజుల, నరసింహ రాములు, రమేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పార్టీ

### మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్వాజ్ శంకర్ సింగ్



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన పార్టీ అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భరద్వాజ్ శంకర్ సింగ్ ధ్వజమెత్తారు. మంగళవారం తనకు 30వ వార్డ్ నుండి బీఫామ్ ఇచ్చి మున్సిపాలిటీకి పంపించి, తరువాత మరొకరికి కేటాయించడం జరిగిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసపూరితమైన పార్టీ అని తెలుసని 30 వ వార్డులో గెలిచి వస్తానని, నా వార్డులో మాత్రమే కాకుండా మరో మూడు వార్డులు కూడా గెలిపించి తీరుతానని శపథం చేశారు.

## సీఎం రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు సీఎం వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మంగళవారం ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా కొడవటంచ ఆలయాన్ని సందర్శించి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కొడవటంచ ఆలయంలో జరుగుతున్న నిర్మాణ పనులను, హెలిప్యాడ్ రోడ్డు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం భూపాలపల్లి పట్టణంలోని మంజూరునగర్‌లో ఏర్పాటు చేయనున్న సభా ప్రాంగణ స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

## మాజీ కౌన్సిలర్ సస్పెండ్



**ఖానాపూర్ ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** మాజీ కౌన్సిలర్ పరిమిలత సురేష్ ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికెని దయానందె తెలిపారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ నిబం ధనలు అతిక్రమించినందుకు గాను పార్టీ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుందని వివరించారు. ఇకపై కాంగ్రెస్ పార్టీతో పరిమి లత సురేష్ కు ఎలాంటి సంబంధాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఎంసి వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు అంకం రాజేందర్, కావలి సంతోష్ లతోపాటు మండలంలోని వివిధ గ్రామాల కు చెందిన సర్పంచులు, తదితరులు ఉన్నారు.

## బిజెపి తోనే పరకాల అభివృద్ధి సాధ్యం

ఎర్రబెల్లి ప్రదీప్ రావు




**పరకాల, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** పరకాల పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై బీజేపీ తీవ్ర విమర్శలు చేసింది. మంగళవారం పరకాల బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ అభివృద్ధికే పరిమితమై రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆస్తులను అమ్ముకుంటూ అభివృద్ధిని మరిచిపోయిందని, పరకాలలో కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధిశూన్యమవుతుందని అన్నారు. పరకాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, బీజేపీ చైర్మన్‌ను గెలిపిస్తే అభివృద్ధిని చూపిస్తామని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల అభివృద్ధి కోసమే బీజేపీ ప్రజల ముందుకు వస్తోందని, ప్రజలందరూ బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు డబ్బు సంచులతో తిరుగుతున్నారని విమర్శించారు. ఒకరు లిక్కర్ మాఫియా, మరొకరు రియల్ఎస్టేట్ మాఫియాగా పరకాలను మాఫియాల కేంద్రంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ రెండు మాఫియాలను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన

## ఎమ్మార్వో ఎంపీడీవో

**శాయంపేట, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** మండల కేంద్రంలో సీఎం కప్ 2025 క్రీడా పోటీల ను ఎంపీడీవో ఫణీంద్ర ,ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్ ,ఎంఈఓ బిక్షపతి ప్రారంభించారు. కబడ్డీ, కోకో వాలీబాల్ ఆటల పోటీలను పీఈటీల ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మొదటిరోజు పోటీలో పాల్గొన్నారు. నాలుగో తేదీ వరకు పోటీలు నిర్వహించబడతాయని ఆసక్తి గల క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని ఎంపీడీవో కోరారు.

# విద్యార్థులే దేశానికి తరగని నిధి : దొడ్డ ప్రతాపరెడ్డి

- డిఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ



**మంగపేట ఫిబ్రవరి 03(జనంసాక్షి):** విద్యార్థుల దేశానికి తరగనిది అని వారి భవిష్యత్తును తీర్చిదిద్దడమే మన ప్రధాన బాధ్యతలని డిఎన్ఆర్ ట్రస్ట్ అధినేత దొడ్డ ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక అధ్యక్షతన మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ లను అంద జేశారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గత 17 సంవత్స రాలుగా ములుగు జిల్లాలో గణాత్మక విద్యాభివృద్ధి కోసం డిఎన్ఆర్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని వారన్నారు. అదేవిధంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మెరుగైన ఫలితాలు రావడం కోసం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డా. కందాల రామయ్య సమన్వయంతో రాష్ట్రంలోని వివిధ విషయ నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే స్టడీ మెటీరియల్ లను రూపొందించడం జరిగిందని వారు తెలిపారు. తెలుగు హిందీ ఇంగ్లీష్ గణితం భౌతిక శాస్త్రం జీవశాస్త్ర , సాంఘిక శాస్త్రం అన్ని సబ్జెక్టులను కవర్ చేస్తూ వార్షిక పరీక్షల నమూనాలకు అనుగుణ స్వీయ అభ్యాసానికి అణువుగా ఈ స్టడీ మెటీరియల్ లను రూపొందించినట్లు వారు తెలిపారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక మాట్లాడుతూ మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో డిఎన్ఆర్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని వారిని అభినందించారు. కార్యక్రమంలో తిమ్మంపేట ప్రధానోపాధ్యాయుడు కొంపల్లి బిక్షం గౌడ్, నరసింహసాగర్, ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, ఉపాధ్యాయులు క్రాంతి, వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు,సతీష్, నాగేశ్వరరావు, రాజు, రమేష్, అనసూయ, సునీత, నాగేందర్, రాజేశ్వర్ రావు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చిచ్చురేపిన టికెట్ల కేటాయింపు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 3, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీలో కౌన్సిలర్ టికెట్ల కేటాయింపు చిచ్చు రేపింది. ఏళ్ల తరబడి పార్టీ సేవలందించిన వారిని కాదని ప్యారాచుట్ నాయకులకు టికెట్లు కేటాయించారని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముందే తమ ఆవేదన వెళ్ళగక్కారు. ఏళ్ల ఏళ్ల తరబడి పార్టీని కాపాడుకుంటూ వస్తున్నామని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అనేక అవమానాలు, వేధింపులకు గురైన ధైర్యంగా నిలబడి పార్టీ పట్టుకున్నామని, తీరా ఇప్పుడు టికెట్ల కేటాయింపులో తమను తీవ్ర నిరాశలో నెట్టివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో అధిష్టానం టికెట్ల కేటాయింపులో సీనియర్లకు జరిగిన అన్యాయానికి నిరసన బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు డీసీసీ అధ్యక్షుని ఎదుటే పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. సూరిబాబు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తే పట్టణ కాంగ్రెస్ లో పెద్ద దెబ్బేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# బీజేపీ అభ్యర్థులకు బీ ఫామ్‌ల అందజేత



తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి గారు ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ భీఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి పై సవతి తల్లి ప్రేమ ను చూపెడుతున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లకు ఓటు అడిగే హక్కు లేదు అని ఎద్దేవా చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు,5వ వార్డు అభ్యర్థి పైండ్ల రాజేష్ ,1వ వార్డు అభ్యర్థి పూసాల రజితశ్రీమాన్, 2వార్డు అభ్యర్థి పల్లె కుమార్,2వ వార్డు అభ్యర్థి తూర్పాటి సాయి ముకేష్,4వ వార్డు అభ్యర్థి తూర్పాటి మెండీస్,6వ వార్డు అభ్యర్థి గట్ల శ్రావణిభరత్,,7వ వార్డు అభ్యర్థి మంగళపల్లి యాకయ్య,8వ వార్డు అభ్యర్థి గంధం శ్యామల రాజు,9వ వార్డు అభ్యర్థి అలిసేరి సునితా రవిబాబు,10వ వార్డు అభ్యర్థి జలగం రవి,11వార్డు అభ్యర్థి కాగు నవీన్,12వ వార్డు అభ్యర్థి రాయపురం సుష్మ,13వ వార్డు అభ్యర్థి కాసోజు ఉమారాణి,14వ వార్డు అభ్యర్థి చెన్నోజు శ్రీదేవి విజయ్ కుమార్,15వ వార్డు అభ్యర్థి కొలుపుల సుజాత శంకర్,16వ వార్డు అభ్యర్థి నడిగడ్డ సందీప్ లతో పాటు గడల శేఖర్,నూనె అనిల్, వడ్లకొండ రవి,ఎనగందుల శ్రవన్, రాపాక ప్రశాంత్, నూకల నవీన్, శీలం శ్రీనాథ్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు



**పాలకుర్తి, ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన అవేడుకలు మంగళవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ నియోజ కవర్గం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా గ్రామాలు, హరిజన కాలనీలు, గూడాలు, తండాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. సీసీరోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణాలకు నిదులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి సాగునీరు అందిం చేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కమ్మగాని నాగయ్య, గాదెపాక భాస్కర్, పెనుగొండ రమేష్ ఎండి. మదార్, గుగ్గిల్ల అదినారాయణ పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు టిడబ్ల్యూజేఏ ఘన నివాళి

- మీ మరణం వృధా కాదు
- గంజాయి మాఫియాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి
- టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్



**గూడూరు,ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లాలో గంజాయి స్మగ్లర్ల దాడిలో వీధి నిర్వహణలో ఉన్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య ప్రాణాలు కోల్పోవడం పట్ల ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్( టిడబ్ల్యూజేఏ ) మహబూబాబాద్ జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుంది.మంగళవారం గూడూరు మండల కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్లో కానిస్టేబుల్ సౌమ్య కు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయిల వ్యాసనాల కు జీవితాలను శున్యం చేసుకోవద్దని యువతకు సూచనలు చేస్తూ,గంజాయి అక్రమాలకు తావు లేకుండా ఉండేందుకు కృషి చేస్తున్నా అబ్కారీ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. అబ్కారీ శాఖ పట్ల ప్రభుత్వం మరింతగా చొరవ తీసుకుని వారి పట్ల బాధ్యతయుతంగా ఉండాలని డిమాండ్ చేశారు. అబ్కారీ కానిస్టేబుల్ సౌమ్యకు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ తరుపున నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ మహేందర్ నాయక్ పాల్గొన్నారు.

## బాసర జ్ఞాన సరస్వతి దేవాలయానికి నూతన ఏ ఈ ఓ గా గంగా శ్రీనివాస్



**బాసర, ఫిబ్రవరి 03 (జనంసాక్షి)** నిర్మల్ జిల్లా బాసర మండలం శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయానికి నూతన ఏఈఓ గా గంగా శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు బాధ్యతలు నిర్వహించిన ఏఈఓ సుదర్శన్ గౌడ్ బదిలీపై కొమరవెల్లి ఆలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఇరువురికి ఆలయ అర్చకులు ఒకరికి స్వాగతం పలికి మరొకరికి అభినంద నలతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బాసరవాసి బాసర ఆలయానికి రావడం అభినందనీయమని కొనియాడుతూ స్వాగతంతో మిఠాయిలు తినిపించారు.

# ఇత్తడిలోల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అటవీ అధికారులు అవగాహన




**సారంగాపూర్,ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం సందర్భంగా మంగళవారం జామ్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామకృష్ణారావు అటవీ క్షేత్రాధికారి నిర్మల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తడి నేలల ప్రాముఖ్యత వాటి సంరక్షణ జీవవైద్యంలో దాని ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ. గ్రామ సమీపంలోని చెరువు వద్దకు విద్యార్థులను తీసుకెళ్లి చిత్తడి నేలలను చూయించి జీవవైద్యంలో వాటి పాత్రను తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నజీర్ ఖాన్ ఉప అటవీ క్షేత్రాధికారి సారంగాపూర్ రషీద్ ఎఫ్ఎస్ఓ, సుజాత, వెన్నెల, స్రవంతి ఎఫ్బిఓలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదో తరగతి ప్రభుత్వ విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నగదు ప్రోత్సాహకాలు



**లక్ష్మణ చందా, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** మండలంలోని వడ్యాల్ గ్రామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరె న్స్ సంస్థ రాష్ట్రంలోని పదో తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భారీ నగదు బహు మతులు అందించనున్నట్లు సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ అయిట్ల సురేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ, 2026 విద్యా సంవత్సరంలో పదో తరగతి బోర్డు పరీక్షలు రాసే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.2.2 కోట్ల నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రథమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి రూ.5 లక్షలు, ద్వితీయ ఉత్తీర్ణతకు రూ.3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు, 119 నియోజకవర్గాల టాపర్లకు రూ.1 లక్ష, అలాగే 612 మండలాల ప్రథమ స్థాన విద్యార్థుల కు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం పూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తి స్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో వడ్యాల్ గ్రామ సర్పంచ్ పసుపుల నరేష్, కనకాపూర్ గ్రామ సర్పంచ్ వెంకట్ రాజు, డివిజనల్ మేనేజర్ సురేష్, నిర్మల్ బ్రాంచ్ మేనేజర్ సతీష్, ఉప సర్పంచ్ రవీందర్, డీవోలు బన్నెబోయిన పోశెట్టి, మట్టేరి నరేష్, ప్రధానోపాధ్యాయులు అశోక్ వర్మ, ఉపాధ్యాయులు, సీఆర్పీ సుధాకర్ పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టండి

- కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష
- అవసరం మేరకు ఫిల్టర్ బెడ్ లలో యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టాలి
- సమ్మర్ యాక్షన్ పాన్‌ను రూపొందించి అమలు చేయండి



**వరంగల్ ఎంజీఎం, ఫిబ్రవరి 3(జనంసాక్షి):** వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగం గా ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వేసవిలో బల్దియా పరిధి లోని 66 డివిజన్‌లలో మంచినీరు సరఫరాకు రూపొందించిన కార్యచరణ ప్రణాళికలపై సమీక్షించి పక్కా గా నిర్వహించుటకు మేయర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలంలో బల్దియా పరిధిలోని దాదాపు 11 లక్షల మంది జనాభా కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బల్దియా ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్,మిషన్ భగీరథ విభాగాలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని ఇందుకోసం ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేయాలని అన్నారు. నీటి సరఫరాలో సమయపాలన పాటించాలని, లీకేజీ లను అరికట్టి నీటి సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని తెలిపారు. రాబోవు నాలుగు మాసాలకు సరిపోయే విధంగా ధర్మసాగర్ రిజర్వాయర్ లి సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అనివార్య కారణాల వల్ల నగరం లోని ఏదైనా ప్రాంతాలలో నీటి సరఫరాలో ఆటంకాలు ఏర్పడితే మీడియా ద్వారా సంబంధిత ప్రాంత ప్రజలకు తెలియజేసి ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ లద్వారా నీటిని అందించాలని, అధికారులు తెలియజేశారు. నగర వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ లలో ఉన్న స్లం ప్రాంతాల పై దృష్టి సారించి అవసరం మేరకు ట్యాంకర్‌ల ద్వారా నీటి సరఫరా చేయాలని, బోర్లను ఫ్లషింగ్ చేయడంతో పాటు నీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా జరిగేలా ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగర వ్యాప్తంగా గత వేసవి కాలం లో మాదిరిగా ప్రధాన కూడళ్ళు, జనావాస ప్రాంతాల్లో ప్రణాళిక ప్రకారం చలి వేంద్రాలు ఏర్పాటు చేసి చలివేంద్రాలను సక్రమం గా నిర్వహించడానికి వ్యక్తిని నియమించాలన్నారు. నగర పరిధిలో ఉన్న దేశాయి పేట ప్రతాపరుద్ర, కే యు, చిన్న వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ లలో అవసరం మేరకు యుద్ధ ప్రతిపాదికన మరమత్తులు చేపట్టి అందుకు అవసరమైన రసాయనాలు(కెమికల్స్) అందుబాటులో ఉండేలా చూస్తూ శుద్ధ మంచినీరు అందిస్తూ, నీటి సరఫరాలో జాప్యాన్ని నివారించాలన్నారు. ఈ సమీక్ష సమావేశం లో బల్దియా ఇంచార్జి ఎస్ ఈ/ పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ శ్రీనివాస్ రావు, ఈ ఈలు మహేందర్, రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత, బల్దియా, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్ధ్య సమస్యలు తలెత్తకుండా చూస్తా

సర్పంచ్ ఉమా-రవిపాల్



**శాయంపేట (జనంసాక్షి):** శాయంపేట గ్రామ సర్పంచ్ గా గెలుపొ ందిన నాటి నుండి గ్రామ వార్డుల్లో తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలు సుకుంటూ పారిశుధ్యం లోపి ంచిన చోట దగ్గర ఉండి గ్రా మపంచాయతీ సిబ్బందితో పనులను చేయిస్తూ ,ప్రజల మన్ననలు పొందుతున్న సర్పంచ్ ఉమా- రవిపాల్. సర్పంచ్ ఉమా-రవిపాల్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి పూర్తి చేస్తున్నామని అన్నారు. శాయంపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన అంతిమ లక్ష్యం అని అన్నారు.

# ఆశీర్వదిస్తే 9వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా

– బీఆర్ఎస్ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కిన్నెర కవిత సతీష్



**తొర్రూరు, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** తొర్రూరు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కౌన్సిలర్ గా ఆశీర్వదిస్తే 9వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కిన్నెర కవిత సతీష్ లు అన్నారు. బీఆర్ఎస్ 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మద్దతు దారులతో కలిసి మంగళవారం 9వ వార్డులో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మున్సిపాలిటీలోని 9వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి పనిచేసే తమకు వార్డు ప్రజల మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓట్ల కోసమే వచ్చే నాయకుల మాటలు నమ్మొద్దు అన్నారు. తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్, నాయకులు ఎర్రబోయిన సోమేశ్వరరావు, మారోజు నరేష్, ముత్తినేని మనీ, తిరుపతి, కార్తీక్, నర్కుటీ దినేష్, దమ్మటి ఉపేందర్, బండారి కిరణ్, రుద్రోజు రాజు, శివ, జీవన్, వెంకటేశ్వర్లు, భారీగా వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులే మట్టిలో మాణిక్యాలు

## విద్యార్థులు చదువుల్లో ఆటల్లో రాణించాలి
## ఎంపీడీవో అద్వైత



**ఖానాపురం, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** గ్రామీణ ప్రాంత విద్యార్థులు మట్టిలో మాణిక్యాలుగా రాణిస్తారని నేటి విద్యార్థులు ఆటపాటల్లో ఉన్నతులుగా ఎదిగి భావి జీవితానికి బాటలు వేసుకోవాలని ఖానాపురం ఎంపీడీవో అద్వైత అన్నారు. ఆటలతోపాటు చదువులో కూడా ముందుండాలని మీకు ఉన్నటువంటి ఆశయాలను మీరే నెర వేర్చుకునేటువంటి సమయము అని తెలిపారు విద్యార్థినీ విద్యార్థులు గమనించి మంచి మార్గాలను ఎంచుకోవాలని తెలియజేశారు. మంగళవారం ఖానాపూర్ మండల కేంద్రములో అశోకగర్ లోని సైనిక్ స్కూల్లో సీఎం కప్పు ఆటల పోటీలలో భాగంగా అన్ని గ్రామాల నుంచి మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు సైనిక్ స్కూల్ ఆవరణలో ఈరోజు మండల టాపర్స్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది. ఆటలతోపాటు చదువులో కూడా ముందుండాలని మీకు ఉన్నటువంటి ఆశయాలను మీరే నెర వేర్చుకునేటువంటి సమయము అని తెలిపారు విద్యార్థినీ విద్యార్థులు గమనించి మంచి మార్గాలను ఎంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వేత మాట్లాడుతూ పల్లెటూరు నుంచి విద్యార్థినీ విద్యార్థులు మట్టిలో మాణిక్యాలుగా అన్ని ఆటల పోటీలలో పాల్గొని మండల స్థాయిలో జరిగే అటువంటి ఆటల పోటీలకు ఇక్కడికి వచ్చినటువంటి విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఆటలతోపాటు చదువులో కూడా ముందుండాలని మీకు ఉన్నటువంటి ఆశయాలను మీరే నెర వేర్చుకునేటువంటి సమయము అని తెలిపారు విద్యార్థినీ విద్యార్థులు గమనించి మంచి మార్గాలను ఎంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మరియు అశోక్ నగర్ గ్రామ సర్పంచ్ జాడి అచ్యుతం తాసిల్దార్ నంగులూరి రమేష్ మండల విద్యాధికారి చరణ్ సింగ్, ఎస్ హెచ్ ఓ రఘుపతి అశోక్ నగర్ సర్పంచ్ జాడి అచ్యుతం, బుధరావుపేట సర్పంచి పెసరు రాణి, బొటమి తండా సర్పంచ్ భాను, టీచర్స్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సిబ్బంది పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ఖండించిన గ్రామపాలక అధికారులు



**మల్హార్,ఫిబ్రవరి 03(జనంసాక్షి):** రెవిన్యూ సిబ్బంది పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి అని మంగళవారం రోజున తహసీల్దార్ రవికుమార్ కు రెవిన్యూ గ్రామ పాలక అధికారులు, రెవిన్యూ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. మహభూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో షేక్ అబ్బాష్ గ్రామపరిపాలన అధికారి, రెవిన్యూ సిబ్బంది పై దాడి చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి అని గ్రామపరిపాలన అధికారుల సంఘము కోరారు. రెవిన్యూ సిబ్బంది పై దాడి హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ సెంటర్లలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం

**శాయంపేట ,ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల శాయంపేట, మాందారిపేట్, ప్రగతి సింగారం సబ్ సెంటర్లలో టీబీ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. 236 మందికి టీబి ఎక్రే తీయడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ సాయి కృష్ణ తెలిపారు. నేరేడుపల్లి కాట్రపల్లి సబ్ సెంటర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిసి ఓ డాక్టర్ హిమబిందు, డాక్టర్ వినోద్ కుమార్, పీహెచ్ఎన్ శోభ, సూపర్వైజర్లు సీతారాము, మల్లేశం, ఏఎన్ఎంలు శ్రావణి,నిర్మల, ఆశాలు పాల్గొన్నారు.



# చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** చదువుతోపాటు క్రీడలలోనూ విద్యార్థులు రాణించాలని తహసిల్దార్ ముప్పుకృష్ణ అన్నారు. సీఎం కప్పు మండల స్థాయి క్రీడలలో భాగంగా మండలంలోని రుద్రగూడెం గ్రామ శివారు కాకతీయ బ్రిలియంట్ స్టార్ పాఠశాలలో ఆటల పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ గ్రామస్థాయి క్రీడలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. మండల స్థాయి క్రీడలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అనురాధ, పాఠశాల డైరెక్టర్ రామారావు, పాఠశాల హెచ్‌ఎం రణధీర్ రెడ్డి, పిఈటిలు రవీందర్, దేవీలాల్, సర్పంచ్ మంద సుజాత, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ప్రకాష్

- చెన్నారావుపేట పీహెచ్ సిలో వస్తు సామాగ్రి మాయం పై విచారణ
- 'జనంసాక్షి' కథనానికి స్పందన

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ప్రకాష్ సందర్శించారు. 'జనం సాక్షి' దినపత్రికలో పీహెచ్ సి లో వస్తు సామాగ్రిమాయం... అమ్మకానికి తరలించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని... అని వచ్చిన కథనానికి జిల్లా వైద్య శాఖ అధికారి సాంబశివరావు వెంటనే స్పందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పూర్తి నివేదికను అందించాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ప్రకాష్ ను ఆదేశించారు. ఆయన మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి విచారణ జరిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజన జిల్లా వైద్య శాఖ అధికారి అనుమతి తీసుకోకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇనుప, ప్లాస్టిక్ వస్తు సామాగ్రిని అమ్మకానికి తరలించినట్లు తెలిపారు. ఏ వస్తువులు అమ్మకానికి తరలించారు.. ఎక్కడ అమ్మకం చేపట్టారు. .అమ్మకం చేపడితే వచ్చిన ఆదాయం ఎంత.. వాటిని ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా దేనికి ఉపయోగిస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపిన నివేదికను తగు చర్యల నిమిత్తం జిల్లా వైద్య శాఖ అధికారి సాంబశివరావుకు నివేదికను తయారు చేసి అందించనున్నట్లు ఆయన తెలిపారు.

## మిషన్ 10వ తరగతి పోస్టర్ ఆవిష్కరణ

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న టేకుమట్ల ఎస్సై సుధాకర్
- పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిడిరాల సుధాకర్
- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల ఫిబ్రవరి 03 (జనంసాక్షి):** టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన'మిషన్ 10వ తరగతి.అను పోస్టర్ ను ప్రధాన ఉపాధ్యాయులు చిడిరాల సుధాకర్ కాల్వ శ్రీరాంపూర్.బ్రాంచ్ మేనేజర్ బుర్ర అఖిల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పూదరి శివప్రసాద్ బేతురాజు పాల్గొన్నారు.మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మధం కొమురయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతిలి కార్యక్రమం అభినందనీయమని తెలిపారు.చదువుతోనే సమా జంలో మార్పు సాధ్యమవుతుందని,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటు వంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ ం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు. మొట్ట మొదటి స్థానాన్ని పొందిన విద్యా ర్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్‌కు రూ.2 లక్షలు,119 అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్ కు రూ.1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాలలో టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అందజేయడం జరుగుతుంది అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో 107 మంది



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మున్సిపల్ పోరులో నిల బడే వారి లెక్క తేలింది. ఎన్నికల బరిలో 107 మంది ఉన్నారు. భూపాల పల్లి మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు 230మంది నామినేషన్లు వేశారు. కాగా, విత్ డ్రాలో అనంతరం బరిలో 107మంది ఉన్నారు. అం దులో కాంగ్రెస్ నుండి 25మంది, సీపీఐ నుండి 4గురు, సీపీఎం నుండి ఒకరు, బీఆర్ఎస్ నుండి 30 మంది, బీజేపీ నుండి 25 మంది, బీఎస్పీ నుండి ఒకరు, టీఆర్పీ నుండి 5గురు, డీఎస్పీ నుండి ఇద్దరు, జనసేన నుండి ముగ్గురు, ఏఐఎఫ్బీ నుండి ఒకరు, ఇండిపెండెంట్ గా 10 మంది ఆయా వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థులుగా బరిలో ఉన్నారు.

# పంట కొనుగోలు కోసం సిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ఫిబ్రవరి 3, (జనంసాక్షి):** జిల్లాలో వరి ధాన్యం, పత్తి పంటల కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య తో కలిసి జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, మెప్మా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం, పత్తి పంటల కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధరతో పంట కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో పత్తి పంట దిగుబడి అంచనా వేయాలని, తదనగుణంగా కొనుగోలు కొరకు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతులకు టోకెన్లు జారీ చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా కొనుగోలు నిర్వహి ంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 23 వేల ఎకరాలను పత్తి సాగు చేసే అవకాశం ఉందని, పంట దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. 2 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని, జిల్లాలోని రైస్ మిల్లులకు 1 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉందని తెలిపారు. పంట ఉత్పత్తులను రైతుల వద్ద నుండి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి సకాలంలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పంట ఉత్పత్తుల కొనుగోలు కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కేంద్రాల ఏర్పాటులో నిబంధనలను పాటించాలని తెలిపారు. పంట విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని, టార్పాలిన్లు, గోనె సంచులు, తేమ, తూకం యంత్రాలు అవసరమైన మేర సమకూర్చాలని, హమాలీల సంఖ్య అనుగుణంగా ఉండేలా పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా సహకార అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయాలను వ్యాపారంగా మార్చిన పాలక పార్టీలు

- రాజకీయ విలువలకు తిలోదకాలు ఇచ్చిన బూర్జువా పార్టీలు
- ప్రజా సమస్యల పరిష్కారం, రాజకీయ విలువలకై ఎన్నికల్లో ఎంసిపిఐ(యు) పోటీ
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




**నర్సంపేట, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** ప్రజాసేవ కోసం ఏర్పడిన రాజకీయాలను వ్యాపారంగా మార్చి లబ్ధి పొందడమే ధ్యేయంగా రాజకీయ విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రలోభాలతో పాలక పార్టీలు ప్రజలను ప్రభావితం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ సమావేశం డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన నర్సంపేట పార్టీ ఆఫీస్ ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నీతిగా నిజాయితీగా ప్రజలకు సేవ చేయాల్సిన పాలక పార్టీలు స్వార్థంతో అధికారం కోసం ఎన్నికల్లో గెలవడానికి విలువలను మరిచి తప్పుడు పద్ధతుల్లో ఓటర్లను ప్రభావితం చేసి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ఈ క్రమంలో ప్రజా సమస్యలు విలయతాండవం చేస్తున్న సమస్యలపై చిత్తశుద్ధిలేని పాలకులు సమస్యలను మరింత పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీతికి నిజాయితీకి రాజకీయ విలువలకు నిలువుటద్దంగా నిలిచిన అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ లాంటి త్యాగదనుల ఆశలు ఆశయాలకు భిన్నంగా పాలక పార్టీలు వ్యవహరించడం దారుణం అన్నారు. అందుకని ప్రజలకు కావలసిన కనీస అవసరాలు తీర్చడానికి పోరాడడానికి ఎర్రజెండా నిత్యం పరితపిస్తుందని దోపిడీ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతుందని ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధైర్యంగా నిలబడుతుందని ఈ క్రమంలో ప్రజా సమస్యలను ఎజెండాగా చేసుకుని రాజకీయ విలువలను కాపాడడానికి ఎంసిపిఐ(యు) నిరంతరం ప్రయత్నిస్తుందని అందుకోసమే మున్సిపల్ ఎన్నికల్లో ఐదు వార్డుల్లో పోటీ చేస్తున్నట్లు ప్రజలు ఆదరించి గెలిపించాలని ఆ దిశలో కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాయబ్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగేల్లి కొమురయ్య, కుసుంబ బాబూరావు, వంగల రాఘసుధ, దామ సాంబయ్య, మహమ్మద్ అలీ సాబ్, చెక్క వెంకటయ్య, ఏఐసిటియు జిల్లా కోశాధికారి మాశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడల్లో పాల్గొన్న ఎంపీడీవో లావణ్య




**నెక్కొండ, ఫిబ్రవరి 3 (జనంసాక్షి):** నెక్కొండ మండలం కేంద్రంలో విద్యోదయ హైస్కూల్లో క్రీడలు నిర్వహించడం జరిగింది .పాఠశాల స్థాయి లోని వివిధ క్రీడాంశాల్లో మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి లావణ్య, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులలో ఉన్న క్రీడ నైపుణ్యాలను వెలికి తీయడం కోసం ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన సీఎం కప్పు క్రిడోత్సవాల్లో భాగంగా ఈరోజు కాంప్లెక్స్ స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను మండల స్థాయిలో క్రీడలు నిర్వహించి వారిని జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుంది. ఈ క్రీడల ద్వారా పిల్లలలో మానసిక ఉత్సాహాన్ని పెంపొందించడం కోసం ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాదికారి రవి కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్, ఎమ్మార్వో రాజకుమార్, అన్ని పాఠశాల పిఈటిలు విద్యోదయ హై స్కూల్ కరస్పాండెంట్ చల్లా నాగార్జున రెడ్డి, పాల్గొన్నారు.

# నాగుర్ల కు ఘన సన్మానం..

**ఘనంగా సన్మానించిన ఫర్టిలైజర్స్ నాయకులు**

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 3 (జనం సాక్షి) :తెలంగాణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ మరియు డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన, రైతు బాంధవుడు, రైతుల డీలర్ల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నటువంటి రైతు బిడ్డ, గత 20 సంవత్సరాల నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ కు అధ్యక్షుడిగా పని చేసిన నాగుర్ల వెంకటేశ్వర్లు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై, మొట్టమొదటిసారిగా వరంగల్ కు విచ్చేసిన శుభ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ పక్షాన నాయకులు టపాసులు పేల్చి, బాణ సంచాలు కాల్చి, పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. పూల బొకేలు ఇచ్చి,శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ మరియు డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి నా వెన్నంటే ఉండి నన్ను ఒక ఇంటి మనిషి లాగా ప్రోత్సహించారని, ప్రతి విషయంలో తన నిర్ణయాలను గౌరవించి, అసోసియేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్క డీలర్ తన వంతు సహాయ సహకారాలు అందించారని అన్నారు. అలాంటి సమిష్టి కృషితో ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల తన ఆనందాన్ని వెలిబుచ్చారు. అలాగే తవ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ తనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలం సత్యనారాయణ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులైన గాయత్రి రామచంద్రారెడ్డి, లాహోటి శ్రీనివాస్,అచ్చ పరమేశ్వర్, పోలిమెట్ల రమేష్ బాబు,పల్లె రాజేందర్ రెడ్డి,ఆకుల హరేందర్,దేసు ప్రవీణ్,బజ్జూరి సతీష్,అమ్మ జగన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ నేతకు నివాళులు

**ఆత్మకూరు, ఫిబ్రవరి 3 (జనం సాక్షి):** ఊరుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, క్రమశిక్షణ గల కార్యకర్త ముత్యాల రాము మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మరణించారు. వారి భౌతికకాయాన్ని హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. రాము ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి పోలేపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో వికలాంగులకు అధిక నిధులు కేటాయించకపోవడం బాధాకరం

**వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి**




**గూడూరు,ఫిబ్రవరి 03(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వికలాంగులకు అధికంగా నిధులు కేటాయించకపోవడం బాధాకరమని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి అన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గుర్రం ప్రభాకర్ అధ్యక్ష తన సమావేశం జరిగినది. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా రుద్ర తిరుపతి హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగులకు అధికంగా నిధులు కేటాయించా పోవడం వికలాంగులకు తీరని అన్యాయమని అన్నారు.

# బెదిరింపులు చేస్తే భయపడతామా?

- **హత్య రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకులు.**
- **ఆరోపణ చేసిన బిఆర్ఎస్ నాయకులు డా. రాజరమేష్ బాబు**



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 03(జనంసాక్షి):** నామినేషన్ విత్ డ్రా చేసుకొమ్మని బెదిరింపు చర్యలకు పాల్పడితే భయపడతామా అంటూ కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు బిఆర్ఎస్ నాయకులు డా. రాజరమేష్ బాబు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 16 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నుండి నామినేషన్ వేసిన గ్యాస్ నానిని మంగళవారం అతని ఇంటికి వెళ్ళిన కొందరు కాంగ్రెస్ నాయకులు వెళ్లి నామినేషన్ విత్ డ్రా చేసుకోవాలని లేదంటే చంపుతానని బెదిరించడం ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ హత్యరాజకియాలకు పాల్పడటమేన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్యాస్ నానికి గాని అతని కుటుంబ సభ్యులకు ఏదైనా జరిగితే రామకృష్ణాపూర్ కాంగ్రెస్ నాయకులదే పూర్తి బాధ్యత అన్నారు. సిపిఐ, బిఆర్ఎస్ పార్టీలు ఉమ్మడిగా ఎన్నికల బరిలో దిగితే కాంగ్రెస్ నాయకులకు ఓటమి భయం పట్టి అధికారంలో ఉన్నామనే అహంకారంతో ఇలాంటి నికృష్ట చర్యలకు పాల్పడటం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు సిపిఐ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్. క్యాతనపల్లి పుర సంఘం కార్యాలయం ఎదుట నామినేషన్ విత్ డ్రా కోసం జరిగిన ఈ తదంతుతో బిఆర్ఎస్ సిపిఐ, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడగా పట్టణ ఎస్సై జె. శ్రీధర్ ఇరు వర్గాల నాయకులను అక్కడి నుండి పంపివేశారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై రాజు



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 03 (జనం సాక్షి) :** ముత్తారం గ్రామంలోని శ్రీ త్రికుటేశ్వరాలయంలో నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను ఎస్సై రాజు శుక్రవారం పరిశీలించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆలయ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో పార్కింగ్ సౌకర్యాలు, భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు,భద్రతా ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలపై ఎస్సై సమీక్షించారు. మూడు రోజుల పాటు జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని త్రికుటేశ్వరాలయ టెంపుల్ డెవలప్మెంట్ సొసైటీ (టీటీడీఎస్) చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ఎస్సై రాజుకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఊరడి జైపాల్ రెడ్డి, మామిడాల చంద్రశేఖర్,కాశిరెడ్డి నరేందర్ రెడ్డి,వడ్డేపల్లి చక్రపాణి,దేవరాజు సురేష్,నరేష్,వనపర్తి శ్రీనివాస్,హింగే తిరుపతి,మామిడాల శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## టీఎస్ సిపిఎస్ ఈయు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

**కొత్తగూడ ఫిబ్రవరి 3 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డి ఎ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవిచంద్ర డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో వివిధ ప్రభుత్వ కార్యాలయలలో జరిగిన సంఘ సభ్యత్వ నమోదు సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగులకు రావాల్సిన డీఏలను వాయిదాల రూపంలో చెల్లించడం బాధాకరమని,ప్రభుత్వం సకాలంలో వీటిని చెల్లించకుండా వాయిదాల సంఖ్యను పెంచుకుంటూ పోవడం వల్ల ప్రస్తుతం అవి 60కి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వాయిదాల ద్వారా రావలసిన మొత్తం సుమారు 1200 కోట్లకు చేరడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రతి నెల విడుదల చేస్తున్న 700 కోట్ల నిధులలో భాగంగా ఈ నెల తప్పనిసరిగా సీపీఎస్ బకాయిల కోసం కేటాయించాలని కోరారు. అలాగే గత ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణలో పాత పెన్షన్ విధానాన్ని (ఓపిస్) అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ సీపీఎస్ ఈ యు మండల అధ్యక్షులు వాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సువర్ణపాక కృష్ణ , మండల బాధ్యులు జాడి ప్రభాకర్,సుభాష్, మహిళా కార్యదర్శి రాజేంద్ర వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిపిఎస్ సంఘ బాధ్యులు సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మానుకోట జిల్లాలో తెలంగాణ జాగృతి -ఏఐఎఫ్‌బీ తొలి టికెట్..

21వ వార్డ్‌కు షేక్ మునజా తబస్సుమ్ గారిని నామినేట్ చేయడం జరిగింది. ఫార్వార్డ్ బ్లాక్ పార్టీతో పాటు తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత బలపరిచిన తొలి అభ్యర్థిగా షేక్ మునజా తబస్సుమ్ మానుకోట జిల్లా చరిత్రలో నిలిచిపోనున్నారు. ఉన్నత విద్యావంతురాలైన షేక్ మునజా తబస్సుమ్ ఎంకం, బిఇడి పూర్తి చేసి. స్వయంగా కల్వకుంట్ల కవిత గారి చేతుల మీదుగా వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ గారు, తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మరిపెల్లి మాదవి, జాగృతి సీనియర్ జిల్లా నాయకుడు గంధసిరి వేణుల సమక్షంలో బీ-ఫారం స్వీకరించారు.

## మహిళలను లైంగిక వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు

సేకరించి సంబంధిత సమాచారాన్ని షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఇప్పటివరకు 47 అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో ప్రభుత్వ జిల్లా స్థాయి కార్యాలయాలలో 30 కమిటీలు, ఉప జిల్లాస్థాయి కార్యాలయాలలో 16, ప్రైవేట్ సంస్థలు, షాపింగ్ మాల్స్, దుకాణాలలో 1 కమిటీ పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ సంస్థలు తమ సంస్థలలో కమిటీలను ఏర్పాటు చేయాలని, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం, షీ బాక్స్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. పోష్ చట్టం అమలుతో మహిళలకు పని ప్రదేశాలు సురక్షితంగా మారుతాయని, ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని తెలిపారు.

## ముజిగి మల్లన్న స్వామిని దర్శించుకున్న నాయకులు



**సారంగాపూర్, ఫిబ్రవరి 3(జనం సాక్షి) :** నిర్మల్ మండలం ముజిగి మల్లన్న స్వామి జాతర సందర్భంగా నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్ మంగళవారం దేవుడిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు,కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా ప్రజలను, భక్తులకు సుఖ సంతోషాలు కలిగించాలని, రైతులకు పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆయన కోరుకున్నారు. భక్తుల కోరికలు తీర్చే మల్లన్న దేవుడు అని మల్లన్న స్వామి విశేషాలను వివరించారు. ఆయన వెంట ముజిగి మాజీ ఉపసర్పంచ్ లు అశ్వత్థామ, పల్లికొండ ముత్యం, నరసయ్య, బిజెపి నాయకులు మౌలానా, కె రవీందర్ రెడ్డి,రాజేశ్వర్, ప్రవీణ్, రాజు, సిహెచ్. రాజు ,హుస్సేన్, ఆనంద్, గణేష్, పృథ్వి తదితరులు ఉన్నారు.

## మరిపెడ పురపాలక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులకు సిపిఐ మద్దతు

**మరిపెడ ఫిబ్రవరి 3(జనంసాక్షి) :** కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి సిపిఐ కార్యకర్త కృషి చేయాలని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ. గత పార్లమెంటు ,శాసనసభ ఎన్నికలలో నియంతృత్వ బిఆర్ఎస్ పాలనకు చలమగీతం పాడటంలో తోడ్పాటు నందించిన సిపిఐ ,ఈ మున్సిపల్ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడం హర్షణీయమని, వారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని అన్నారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మరిపెడ పురపాలక ఎన్నికలలో సిపిఐ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ,బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని, ప్రజాధనాన్ని పదేళ్లపాటు లూటీ చేసిన బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు పెద్ద ఎత్తున ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆయిలు మల్లు, యం డి అఫ్జల్, సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ , సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, పోలేపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.